ఎమ్మెల్సీ కవితకు శుభాకాంక్షలు

జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో మాజీ జడ్పీటీసీల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్‌రెడ్డి, మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డితో పాటు కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సంపత్‌గౌడ్ గురువారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. – నాగిరెడ్డిపేట/లింగంపేట, జనవరి 2

ప్రభుత్వ న్యాయవాదిగా బాధ్యతల స్వీకరణ

జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ ప్రభుత్వ న్యాయవాదిగా నియామకం పత్రం స్వీకరిస్తున్న లక్ష్మీనారాయణ

బాన్సువాడ, జనవరి 2 : బాన్సువాడ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రభుత్వ న్యాయవాదిగా లక్ష్మీనారాయణ మూర్తి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ప్రభుత్వం న్యాయవాదిగా నియామకానికి కృషి చేసిన వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

న్యాయమూర్తికి శుభాకాంక్షలు తెలిపిన న్యాయవాదులు

బాన్సువాడ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి టీఎస్వీ భార్గవిని కోర్టు న్యాయవాదులు గురువారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్, అధ్యక్షుడు లక్ష్మీనారాయణ మూర్తి, న్యాయవాదులు రమాకాంత్, దత్తాత్రేయ, మొగులయ్య, ఖలీల్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

‘పారిశుద్ధ్యం’ అస్తవ్యస్తం

- మురికి కాలువల చుట్టూ పెరిగిన పిచ్చిమొక్కలు
- వాటర్ ట్యాంక్ చుట్టూ పేరుకుపోయిన నాచు
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న స్పెషల్ ఆఫీసర్

తుజాల్‌పూర్‌లో డ్రైనేజీ కనిపించకుండా పెరిగిన పిచ్చిమొక్కలు

9వ వార్డులో మూసుకుపోతున్న మురికి కాలువ

ప్రాథమిక పాఠశాల సమీపంలో మినీ వాటర్ ట్యాంక్‌కు చుట్టూ పేరుకుపోయిన నాచు, పెరిగిన పిచ్చిమొక్కలు

బీబీపేట్, జనవరి 2 : మండలంలోని తుజాల్‌పూర్ గ్రామంలో పారిశుద్ధ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. సర్పంచుల పదవీ కాలం ముగిసిపోవడంతో గ్రామాల అభివృద్ధి కోసం స్పెషల్ ఆఫీసర్లను ప్రభుత్వం నియమించింది. ఈ స్పెషల్ ఆఫీసర్లు గ్రామాలకు వెళ్లకపోవడంతో పారిశుద్ధ్య పనులు కుంటుపడుతున్నాయి. బీబీపేట మండలంలోని తుజాల్‌పూర్ గ్రామంలో స్పెషల్ ఆఫీసర్‌గా ఎంపీడీవో పూర్ణ చంద్రోదయకుమార్ ఉన్నారు. స్పెషల్ ఆఫీసర్ నిర్లక్ష్యంతో గ్రామంలో పలు అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. పారిశుద్ధ్య పనులు సరిగ్గా చేయకపోవడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయని గ్రామస్తులు అంటున్నారు. చెత్త తీసుకెళ్లే ఆటో, రిక్షాలు గ్రామ పంచాయతీ కార్యాలయంలోనే మూలన పడ్డాయి. కార్యాలయ సమీపంలో ఉన్న మురికి కాలువల చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగినా వాటిని తొలగించే నాథుడే కరువయ్యాడు. గ్రామంలోని 9వ వార్డులోని మినీ వాటర్ ట్యాంక్ వద్ద ఉన్న బోరుకు మరమ్మతులు చేయించకపోవడంతో ట్యాంకు నిరుపయోగంగా ఉంది. ఇదేవార్డులో మురికి కాలువలను శుభ్రం చేయకపోవడంతో పూడిక నిండి, పిచ్చిమొక్కలు పెరిగి మూసుకుపోతున్నది. ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఉన్న మరోమినీ వాటర్ ట్యాంక్‌కు నాచు పేరుకుపోయింది. ట్యాంకు చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగాయి. ఇవేమీ ఆ స్పెషల్ ఆఫీసర్‌కు కనిపించడం లేదు. పాఠశాల సమీపంలోని కాలనీలో పగలే విద్యుత్ లైట్లు వెలుగుతున్నా పంచాయతీ సిబ్బంది మాత్రం తమకేం పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు పరిశీలించాల్సిన స్పెషల్ ఆఫీసర్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా తుజాల్‌పూర్ గ్రామానికి స్పెషల్ ఆఫీసర్‌గా ఉన్న ఎంపీడీవో పూర్ణ చంద్రోదయకుమార్ గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంపీడీవో బషీరుద్దీన్

బాన్సువాడ రూరల్, జనవరి 2 : బాన్సువాడ మండలంలోని కొయ్యగుట్ట సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల/కళాశాలను ఎంపీడీవో బషీరుద్దీన్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వండిపెట్టిన భోజనాన్ని పరిశీలించారు. రోజువారి మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని ప్రిన్సిపాల్ లక్ష్మీబాయిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు ప్రభుత్వం ఇటీవలే మెస్ చార్జీలను పెంచిందని, ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని సూచించారు. వంటగదిలో పరిశుభ్రత పాటించాలని, విద్యార్థుల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ పరిసరాలను శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. ఆయన వెంట గ్రామ పంచాయతీ కార్యదర్శులు సృజన్‌రెడ్డి, నవీన్ తదితరులు ఉన్నారు.

టోల్‌ప్లాజా సిబ్బందిపై ఫిర్యాదు

భిక్కనూరు, జనవరి 2 : భిక్కనూరులోని టోల్‌ప్లాజా సిబ్బంది ఒకరిపై దాడి చేయడంతో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భిక్కనూరు జాతీయ రహదారిపై ఉన్న టోల్‌ప్లాజా సిబ్బంది ఒకరిపై దాడి చేశారు. కామారెడ్డికి చెందిన రాజశేఖర్ తన కారులో కామారెడ్డి నుంచి హైదరాబాద్‌కు బుధవారం రాత్రి వెళ్తున్నాడు. భిక్కనూరు టోల్ గేట్ నంబర్ ఐదులో సాంకేతిక లోపం, బ్యాటరీ పనిచేయకపోవడంతో కారు ఆగిపోయింది. మెకానిక్‌ను తీసుకొచ్చాక టోల్ ప్లాజా సిబ్బంది కారు యజమాని రాజశేఖర్‌ను పరుష పదజాలంతో దూషించి దాడి చేసినట్లు తెలిపారు. కారు యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మన్నె కులానికి సముచిత స్థానం కల్పించాలి

రాజంపేట్, జనవరి 2 : ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ సభ్యులకు ఎస్సీ వర్గీకరణలో మన్నె కులానికి సముచిత స్థానాన్ని కల్పించాలని మన్నె కుల సంఘం నాయకులు గురువారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బాలయ్య, నాగభూషణం, మల్లేశం, సాయిలు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎగుమతి, దిగుమతి రేట్లు పెంచాలి

కామారెడ్డి/బాన్సువాడ టౌన్, జనవరి 2 : హమాలీలకు ఎగుమతి, దిగుమతి రేట్లు పెంచాలని నాయకులు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట సివిల్ సప్లై హమాలీలు ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో సివిల్ సప్లై హమాలీల నిరవధిక సమ్మె గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు, ప్రముఖ న్యాయవాది వీఎల్.నరసింహారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బాలరాజ్, ఉపాధ్యక్షుడు దశరథ్, మున్సిపల్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, సుదర్శన్, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. బాన్సువాడలో నిర్వహించిన కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు దుబాస్ రాములు, స్థానిక హమాలీ యూనియన్ వర్కర్స్ సభ్యులు పాల్గొన్నారు.

కామారెడ్డిలో నిరసన తెలియజేస్తున్న సివిల్ సప్లయీ హమాలీలు

విధి దీపాలు పనిచేయడం లేదని నిలదీత

సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్లు

కామారెడ్డి, జనవరి 2 : కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందూప్రియ అధ్యక్షతన గురువారం చివరి పాలకవర్గ సమావేశం నిర్వహించారు. అన్ని అంశాలకు ఆమోదం తెలిపారు. అనంతరం బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్లు తమ కాలనీల్లో మూడు నెలల నుంచి వీధి దీపాలు పనిచేయడం లేదని అధికారులను నిలదీశారు. వీధి దీపాలు రావడం లేదని కాంట్రాక్టర్‌ను అడిగితే మూడు కోట్ల రూపాయల వరకు రావాల్సి ఉందని సమాధానం చెప్పారు. కామారెడ్డి మున్సిపల్‌లో ముగ్గురు కమిషనర్లు మారినా సమస్యలు పరిష్కారం కావడం లేదని అన్నారు. జనరల్ ఫండ్ నుంచి రూ.10 లక్షలతో కొత్త వీధి దీపాలు కొనుగోలు చేయాలని కోరారు. వీధిలైట్ల కొనుగోలు కోసం తీర్మానం చేసినా సీడీఎంఏ ఒప్పుకోవడం లేదన్నారు. వీధి దీపాలు లేకపోవడంతో వార్డుల్లో దొంగతనాలు జరిగితే ఎలా అని ప్రశ్నించారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ స్పందన కాంట్రాక్టర్‌ను పిలిచి మాట్లాడుతానని సమాధానం ఇచ్చారు. సమావేశంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నారు తొనలను తుంచి నాట్లు వేసుకోవాలి

వరి నాటు విధానంపై మహిళా రైతులకు వివరిస్తున్న ఏవో సాయి కిరణ్

నాగిరెడ్డిపేట, జనవరి 2: మండలంలోని మెల్లకుంట తండా శివారులో గిరిజనులు వేస్తున్న నారు మడలను ఏవో సాయికిరణ్ గురువారం పరిశీలించారు. నాటు వేసుకోవలసిన సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. యాసంగి వరి పంటల్లో మొగి పురుగు పంటలను ఎక్కువగా ఆశించి పంట దిగుబడిని అడ్డుకుంటుందని, నాటు వేసుకొనే సమయంలో నారు తొనలను తొలగించి వేసుకోవాలని సూచించారు.ఆయన వెంట ఏఈవో దివ్య ఉన్నారు.

ANDHRA PRADESH STATE FINANCIAL CORPORATION
(Incorporated under the State Financial Corporation Act.LXIII OF 1951),
NIZAMABAD BRANCH
6-2-136, Opp:Zilla Parishad, Subash Nagar, Nizamabad - 503002, Ph.No. 08462-295727.

PUBLIC NOTICE

The General Public/Financial Institutions/Banks are hereby informed by M/s. APSFC, Nizamabad Branch that Sri Shaik Ismail Mohammad, S/o. Sri Shaik Hussain, Aged about 43 Years, R/o H.No. 3-56/1, Chinthakunta (V), Mosra (M), Nizamabad District has agreed to offer the following Schedule Property as Collateral Security by way of Deposit of Title Deeds to M/s APSFC, Nizamabad Branch against sanction of a Medium Term Loan of Rs.50.00 Lakhs to M/s. Bilal Binny Rice Mill, D.No. 2-125/15, covered by Sy. No. 140/A3 situated at Maddelacheru (V), Pitlam (M), Kamareddy District represented by its proprietor Sri Shaik Ismail Mohammad, D/o. Sri Shaik Hussain, Aged about 43 Years, R/o H.No.3-56/1, Chinthakunta (V), Mosra (M), Nizamabad District. The Surety is entitled to the schedule property by virtue of Regd. Sale Deed Doc. No.3874/2016, dated 23.11.2016 with the office of the Sub-Registrar Banswada. Except these documents he is not having any other Documents for the schedule property and he is the sole owner of this property. Hence, anyone having any objections for this proposed mortgage may kindly intimate the undersigned in writing within **Seven Days** from the date of this notification. Otherwise this property will be construed as having clear title and will be taken for Mortgage and subsequent objections if any will not be entertained/ binding to us.

SCHEDULE OF PROPERTY

All that Rice Mill Land & Buildings bearing D.No.2-125/2, covered by Sy. No. 140/A3, total land admeasuring 3872.00 sq.yards situated at Maddelcheru (V), Bandapally GP, Pitlam (M), Kamareddy District and **Bounded by: North :** Land of Shankar Rao, **South** :Land of Shankar Rao **East :** Panadi, **West:** Pitlam Road

Sd/-
SENIOR BRANCH MANAGER, A.P.State Financial Corporation (Ph.No.08462-295727, 9866384171), NIZAMABAD BRANCH OPP:ZILLAPARISHAD, NIZAMABAD DISTRICT.

ముదిరాజ్ సంఘ కార్యవర్గం ఎన్నిక

లింగంపేట, జనవరి 2: మండలంలోని పోతాయిపల్లి గ్రామ ముది రాజ్ సంఘ గ్రామ కమిటీని గురువారం ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా సంద బాలయ్య, ఉపాధ్యక్షుడిగా గెరబోయిన కిష్టయ్య, కార్యదర్శిగా పెద్దబోయిన అనిల్, కోశాధికారిగా శ్రీనివాస్, తలారి అల్లూరి (పూజారి), సలహాదారులుగా బోనగిరి నర్సింహులు, వేల్పుల బాలరాజు, పెద్దబోయిన రమేశ్, సోయిన భూమయ్య, వేల్పుల ప్రభాకర్, గెరబోయిన అంజయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

తీరిన ఆకలి కష్టాలు

- కడుపు నిండా ఏడు నెలల తర్వాత బడిలో భోజనం

జప్తిజాన్కంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఆరగిస్తున్న విద్యార్థులు

నాగిరెడ్డిపేట, జనవరి 2: ఎట్టకేలకు జప్తి జాన్కంపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు పచ్చడి మెతుకుల బాధలు తప్పాయి. ఏడు నెలల ఆకలి కష్టాలు తీరాయి. ‘నమస్తే తెలంగాణ’లో ప్రచురితమైన ‘విద్యార్థులకు ఇంటి భోజనమే దిక్కు’ కథనానికి స్పందించిన గ్రామస్తులు సమావేశమై ఏజెన్సీ నిర్వాహకుడిని ఏర్పాటు చేసి గురువారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించారు. విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు అనసూజ, ఎస్ఎంసీ అధ్యక్షురాలితో కలిసి దగ్గరుండి భోజనం వడ్డించారు. ఏడు నెలల తరువాత పాఠశాలలో భోజనం చేస్తున్న విద్యార్థులు, పిల్లల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

కాళ్లకు చెప్పులతో భోజనం.. ఎంఈవోపై గ్రామస్తుల ఆగ్రహం..

కాళ్లకు చెప్పులతో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంఈవో భాస్కర్‌రెడ్డిపై గ్రామ మాజీ సర్పంచులు సాయిలు, లచ్చాగౌడ్, మండల అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు బాబూరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళ్లకు చెప్పులతో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తావా? అంటూ ప్రశ్నించారు. ఏడు నెలలుగా విద్యార్థులకు భోజనం లేకుంటే పట్టించుకోని వారు ఇప్పుడు ఎందుకు వచ్చారన్నారు. మండలానికి విద్యాధికారి ఉన్నా లేనట్లే ఉన్నదన్నారు. వారి తీరుపై అసహనం వ్యక్తం చేశారు. తీరు మార్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాల తరలిస్తే సహించేది లేదు

ఎల్లారెడ్డి రూరల్, జనవరి 2: ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నాగిరెడ్డిపేట్ మండలం మాల్తుమ్మెద శివారులో ఏర్పాటు చేసిన వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను ఎత్తివేసే ప్రయత్నం చేయడం అతి హేయమైన చర్యగా బీఆర్ఎస్ ఎల్లారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఆది మూలం సతీశ్‌కుమార్ అభివర్ణించారు. గురువారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన వ్యవసాయ పాటిటెక్నిక్ కళాశాలను నిర్లక్ష్యానికి గురిచేయడం విస్మయానికి గురిచేస్తున్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను నిర్లక్ష్యం చేస్తున్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఎల్లారెడ్డి ప్రభుత్వ ఐటీఐ కళాశాలను తరలించే ప్రయత్నం చేస్తే, పార్టీ తరపున ఉన్నతాధికారులతో చర్చించి ఆ కళాశాలను తరలిపోకుండా చూసుకున్నామన్నారు. మాల్తుమ్మెద పాలిటెక్నిక్ కళాశాలను తరలించే ప్రయత్నం చేస్తే కళాశాల సందర్శన కార్యక్రమం నిర్వహించి, ఉద్యమం చేపడుతామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింహులు ఉన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

మోడల్ కళాశాల వసతిగృహంలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న తహసీల్దార్ మహేందర్

ఎల్లారెడ్డి రూరల్, జనవరి 2: మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ అల్లం మహేందర్ సూచించారు. గురువారం ఎల్లారెడ్డి పట్టణంలోని మోడల్ కళాశాల వసతిగృహాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. వసతిగృహంలోని రికార్డులు, విద్యార్థుల సంఖ్య, వసతిగృహ పరిసరాలు పరిశీలించారు. అనంతరం కిచెన్, కూరగాయల నాణ్యత, విద్యార్థుల కోసం తయారు చేసిన మధ్యాహ్న భోజనం పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆయనతో పాటు గిర్దావర్ శ్రీనివాస్, మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ గాంధీ, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

ఆదర్శ పాఠశాలను సందర్శించిన తహసీల్దార్..

మద్నూర్, జనవరి 2: మండలంలోని మెనూర్ గ్రామంలో ఆదర్శ పాఠశాలను తహసీల్దార్ ముజీబ్ గురువారం పరిశీలించారు. వంటగది, హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి అక్కడే భోజనం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు.

సూపర్ చెక్ సర్వే పరిశీలన

పోల్కంపేట గ్రామంలో సర్వే నిర్వహిస్తున్న ఎంపీడీవో నరేశ్

లింగంపేట, జనవరి 2: మండలంలోని ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ గృహాల సూపర్ చెక్ సర్వేను ఎంపీడీవో నరేశ్ గురువారం పరిశీలించారు. ప్రజాపాలన గ్రామసభల్లో చేసుకున్న దరఖాస్తుల ఆధారంగా గ్రామ కార్యదర్శులు ఇంటింటికీ తిరిగి గృహాల స్థితిగతులపై సర్వే నిర్వహించి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేశారు.

‘పల్లె ప్రకృతి వనం’లో చెత్త తొలగింపు

గోపాల్‌పేటలో పల్లె ప్రకృతివనంలో చెత్తను తొలగిస్తున్న కూలీలు

నాగిరెడ్డిపేట, జనవరి 2: మండల కేంద్రం గోపాల్‌పేటలోని పల్లె ప్రకృతి వనంలో పేరుకుపోయిన చెత్తను గురువారం పంచాయతీ సిబ్బంది, కూలీలతో తొలగించారు. ‘నమస్తే తెలంగాణ’ దినపత్రికలో నాలుగు రోజుల క్రితం ‘అడవిని తలపిస్తున్న పల్లె ప్రకృతి వనం’ శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన గ్రామ కార్యదర్శి కిష్టయ్య సిబ్బంది, కూలీలను ఏర్పాటు చేసి వనంలో పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు ఏర్పాట్లు చేశారు. అధికారులు స్పందించి చెత్తను తొలగిస్తుండడంతో గోపాల్‌పేట ఉన్నత పాఠశాల విద్యార్థులు, స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పంచాయతీ స్థలాన్ని పరిశీలించిన డీపీవో

మండల కేంద్రంలో పంచాయతీ స్థలాన్ని పరిశీలిస్తున్న పంచాయతీ అధికారి

లింగంపేట, జనవరి 2: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ స్థలాన్ని ఇన్‌చార్జీ డీపీవో శ్రీనివాస్ గురువారం పరిశీలించారు. గ్రామ పంచాయతీకి కేటాయించిన స్థలం ఆక్రమణకు గురవుతున్నదని, పంచాయతీ స్థలాన్ని కాపాడాలని స్థానికులు గత సోమవారం ధర్నా, రాస్తారోకో నిర్వహించిన విషయం విధితమే. కాగా స్థల యజమానులు గృహ నిర్మాణానికి గ్రామ కార్యదర్శి అనుమతి ఇవ్వడం లేదని జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవడంతో జిల్లా పంచాయతీ అధికారి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా స్థలానికి సంబంధించిన రికార్డులను ఎంపీడీవో కార్యాలయంలో పరిశీలించారు. లేఅవుట్ చేసిన సమయంలో పంచాయతీకి ఇచ్చిన భూమిలో నిర్మాణాల కోసం దరఖాస్తులు పెట్టుకోవడం ఏమిటని ప్రశ్నించారు.విచారణ నివేదికను కలెక్టర్‌కు సమర్పించనున్నట్లు తెలిపారు. ఆయనవెంట ఎంపీడీవో నరేశ్, ఎంపీవో మల్లారి, గ్రామకార్యదర్శి శ్రవణ్ తదితరులు ఉన్నారు.

గురుకుల ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

ఎల్లారెడ్డి రూరల్, జనవరి 2: 2025-26 విద్యా సంవత్సరానికి గాను గురుకుల పాఠశాలల్లో ప్రవేశ పరీక్షలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డిస్ట్రిక్ట్ కో- ఆర్డినేటింగ్ ఆఫీసర్ నాగేశ్వర్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మహాత్మా జ్యోతిబాపూలే, వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధారణ గురుకుల పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను వివిధ తరగతుల్లో ప్రవేశ పరీక్ష టీజీసెట్-2025కు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 4,5,6,7,8,9,10వ తరగతి బ్యాక్‌లాగ్ ఖాళీలకు దరఖాస్తులను ఆహ్వానించినట్లు ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారికి వార్షికాదాయం పట్టణాల్లో రూ.రెండు లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ. లక్షా యాభై వేలలోపు కలిగి ఉండాలన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు వెబ్‌సైట్‌ల ద్వారా రూ. 100 రుసుము చెల్లించి 1) https://tgswreis.telangana.gov.in, 2)https://mjptbcwreis.telangana.gov.in, 3) https://tgtwgurukulam.telangana.gov.in, 4) https://tgcet.cgg.gov.in లలో పేరు నమోదు చేసుకోవచ్చన్నారు. ఫిబ్రవరి 1వ తేదీ వరకు ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఫిబ్రవరి 23వ తేదీ పరీక్ష ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

ఆలయంలో బోరుమోటర్ ఏర్పాటు

గాంధారి, జనవరి 2: మండల కేంద్రంలో దత్తాత్రేయుడి ఆలయప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం గురువారం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు బోరుమోటర్‌ను ఏర్పాటు చేశారు. దీంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తాటి లింగం, బొందుగుల ఆంజనేయులు, పత్తి శ్రీనివాస్, హరాలే సురేశ్, మహేశ్, పత్తి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★I, **NERALLA VIJAYA** (Old Name) **R/o.** H.No. 5-9-75, Budhwarpet, Nirmal Dist. Telangana, have Changed My Name As **NERELLA VIJAYALAXMI W/o NERELLA HANMANTHU** (New Name)
NTZ-338375

CHANGE OF NAME
I, **BANDARI GANGADHER PEDDA** (Old name) Changed my name as **BANDARI GANGADHAR S/o. NADPI GANGARAM** (Newname) H.No. 3-70, Vill: Sikindrapur Mdl: Bheemgal, Dist. Nizamabad, Telangana.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
" పేరు మార్పిడి " ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.